స్కెచ్

# కంచు గోడలు

వై. యస్. దీక్షితులు

మీనాక్షి వసారాలో తల్లిచేత జడ వేయించుకుంటోంది. భర్త అంత అకస్మాత్తుగా రావడంవల్ల కూర్చున్నది లేవలేక పోయింది సరిగదా—ఇదివరకతన్ని మొదటిసారి చూడ్డానికి సిగ్గుపడేది ఈసారి అతని ముఖంలోకి చూసి నిర్ఘాంతపోయింది. ఆ మార్పు గమనించగలిగాడు హర్షవర్ధనరావు. అతను అసలెందుకు వచ్చినదీ అతనికే తెలియదు. ప్రతిసారీ ఇంట్లో చెప్పి పోయేవాడు ఎక్కడికి పోయినా.

"అతనికి నీళ్ళిచ్చి అన్నం పెట్టి రావే" అని తల్లి అంది. ముందు మీనాక్షి కొంచెం సిగ్గుపడింది ఆ మాటలకు. కాని వెంటనే వంటింట్లోకి పోయింది. ఇంకో తరవాయి కాకుండానే వాళ్ళనిలా వదిలేసినందుకు పెద్దల్ని, దేవుణ్ణి "థాంక్" చేశాడు హర్షవర్ధనరావు. ఇంట్లో మీనాక్షి తోటిదాన్ని అత్తారింటికి పంపడానికి సన్నాహాలవుతున్నాయి ముందుగా హర్షవర్ధనరావే "ఏమిటింట్లో హడావిడి" అన్నాడు.

"మా చెల్లి అత్తారింటికి వెళ్తుంది" అంది మీనాక్షి.

హర్షవర్ధనరావు గుండెలో బాధ వచ్చినట్లయింది. ఆ బాధని చల్లార్చడానికి ఇన్ని నీళ్లు తాగాడు. మీనాక్షి కూడా మొగుడుతో ఇదిగా మాట్లాడలేక పోయింది ఎందుకో! కూరా అదీ సరిగా లేదు ముక్కలు వేయిస్తానంది. ఇప్పుడేమీ వద్దన్నాడు. భోంచేస్తూంటే మీనాక్షే అడిగింది మీ అమ్మగారెలా ఉన్నారని.

"నిన్ను తీసుకురమ్మంది వస్తావా?" అన్నాడు.

"ఇప్పుడెల్లా రాను? పైగా మావాళ్లు వదుల్తారా?" అంది. అంతే అనగలిగింది గాని హర్షవర్ధనరావు పడేబాధ అర్థం చేసికోలేక పోయింది. ఆమె మానసికంగా పడేబాధ అసలెవరూ అర్థం చేసికోలేకపోయారు. ఆమె అప్పుడప్పుడు భోజనం మానేస్తే మందం అనుకొనేవారు తల్లీ వాళ్లు. హర్షవర్ధనరావు తరుచు ఉత్తరాలు వ్రాస్తూనే ఉండేవాడు. "ఈ చదువయిపోగానే నిన్ను వెంటనే తీసుకుపోతా. నువ్వు మాత్రం భోజనం మాన"కని కూడా అఖరిని రాసేవాడు. తోచిన వాట్లకి జవాబు వ్రాసేది. "మొన్న ఉత్తరానికి జవాబు వ్రాయలేదేం?" అన్నాడు.

"వ్రాద్దామనుకుంటున్నా" అంది.

"తిండి సరిగా తింటున్నావా?" అన్నాడు.

"ఊఁ" అన్నట్లుగా తలూపింది.

ఇంతలో చెల్లి వచ్చి "అక్కా! ఇందాక నా గొలుసెక్కడెట్టావ్?" అంది.

"వస్తున్నా"నంటూ లేచి వెళ్ళింది.

హర్షవర్ధనరావు మజ్జిగకోసం కూర్చున్నాడు. చెయ్యి ఆరిపోయింది. కాని ఆలోచనలు సాగిపోతున్నాయ్ ఇంతలోకి మీనాక్షి వచ్చి మజ్జిగ పోసింది. చేయి కడుక్కుని గదిలోకి పోతూ "పక్క తీసుకురా" అన్నాడు.

వాళ్ళకి ఇంట్లో ఎక్కడ అడ్డంలేదు. రాత్రిళ్లు కూడా అతనిష్టంవచ్చిన చోట నిద్రపోవచ్చు. అతను బయటపడుకుంటే "బావా ఇంట్లో పడుకో" అనేవాడు బావమరిది. వాళ్లిద్దరూ ఓ గదిలో ఉంటే ఆ గదిలోకి పిల్లలు కూడా వెళ్ళరు. మీనాక్షి పక్క ఇచ్చాక కూర్చోమన్నాడు హర్షవర్ధనరావు. ఆమె జుట్టు చెంపల్లోకి సర్దుతూ,

"మీనాక్షీ ఈ వేళనుంచి మన జీవితాలు అమితానందంలో విహరిస్తాయి" అన్నాడు.

"అంటే?" అని ఓ వెర్రిప్రశ్న వేసింది.

"నీ ముఖం నీకు తెలియదులే" అన్నాడు. ఆ మాటకి కోపంవచ్చి ఉడుక్కుందనుకున్నాడు ఆమె కంటనీరు పెట్టుకుంది.

"దీనికే ఇంత రభసా?" అన్నాడు కన్నీరు ఆమె కొంగుతో తుడుస్తూ. మీనాక్షికి దొంగుకో దుఃఖం ఆగటంలేదు. ఏమిటో చెప్పమని

బ్రతిమలాడాడు. చెప్పలేదు. ఆఖరికి "నేను వచ్చానని ఏడుస్తున్నావా?" అన్నాడు. ఆ ప్రశ్నతో మరీ ఇదైపోయింది. ఆమె అతని ముఖంలోకి ఓసారి దీనంగా చూసి బుర్రవంచుకుంది.

"ఏమిటో చెప్పు మీనాక్షీ?" అన్నాడు.

"ఈ ఏటికి ఇంకా చదువుందిగా మీదేటికి..." అంటూ సగంలో ఆగిపోయింది.

"దానికేనా మరెందుకేనా?" అని మళ్ళీ ఓ వెర్రిప్రశ్న వేశాడు. మీనాక్షి అతిభయంతో "ఈ ఏడు నేను ఆ డబ్బు పెట్టి వస్తువులు చేయించుకుంటే కోప్పడరు గదా?" అంది

"మీనాక్షీ చూడు. ఇప్పుడు మా స్థితి బాగా లేకపోబట్టే ఆ డబ్బు అలా ఉంచేశాను. ఈ ఏటికి అదే ఆధారమయింది. అంచేత నామాట విని ఈ ఏటికి ఊరుకో" అన్నాడు.

మీనాక్షికి తన కళ్ళెదురుగుండా ఓ మహా అంధకారం కనబడుతోంది. మరు క్షణంలో తన తోటిదాని సరసన అవుపడుతోంది. వాళ్ళ మధ్య తబ్బిబ్బైపోతోంది గత సంవత్సరం నుంచీ. ఈ మాటలతో మరీ బెంబేలెత్తిపోయింది. పొరలి వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ అతనిమీద వాలిపోయింది. హర్షవర్ధనుడు ఎలా చెప్పినా వినలేదు. అతని మనోధైర్యాన్ని ఓ మహాశక్తి పటాపంచలు చేసింది.

తన ఎదుట మీనాక్షి ఉన్నా నిలువలేకపోయాడక్కడ. కాని ఆమె పాలబుగ్గలు వదల్లేక వదల్లేక వదిలాడు. ఇప్పు డతనుపడుతూన్న అవస్థ అంతా ఇంతా కాదు. తను పెళ్ళి ముందనుకున్నది ఇప్పుడు జరుగుతూన్నది అంతా కళ్ళ ఎదురుగా నిలిచిపోయింది. తనేనాడూ మీనాక్షిని అన్యాయం చేద్దామనుకోలేదు. తను పూర్వస్థితితో "ఫారిన్" కూడ వెడదామనుకున్నాడు. కాని తప్పు తనది కాదు. సృష్టించిన వాడిది. వెంటనే లేచి మళ్ళీ వస్తానంటూ పోయాడు.

ఇంటిపద్ద తల్లి "ప్రొద్దున్నే పోయావు ఎక్కడికిరా" అంది. "వాళ్ళింటికి" అన్నాడు. అతనికళ్ళు తల్లి ఆ కనుచీకట్లో చూడలేదు. కాని గొంతులో జీర కనిపెట్టి అడిగింది: "ఏ




ఎడతెగని దగ్గు
ఇన్‌ఫ్లూయెంజా
శైత్యములకు
మీకు కావలసినది

పెప్స

పెప్స మంచిరుచిగల బిళ్ళలు, అవి మీ ఊపిరితో జబ్బుగల చోటికి ఔషధ సారములను పంపి శీఘ్రముగాను అమోఘంగాను పని చేయును. మీరు పెప్సను చప్పరించినప్పుడు విషనివారకమైన వాటి ఆవిర్లు, దగ్గును ఆపి, వాచిన పొరలను శమనపరచును. క్రిములను సంహరించి, ఊపిరి ధారాళముగా ఆడునట్లు చేయును. రొమ్ముకు గొంతుకు వెంటనే శమనము గూర్చును.




PEPS

విష నివారకమైన గొంతు, రొమ్ము. ఊపిరితిత్తుల జబ్బులకు అమోఘమైన చికిత్స.

ఏజంట్లు : దాదా అండ్ కో,
నైనియప్ప నాయక్ వీధి, మద్రాస్.

FPY-6


మన్నా అన్నారా?" అని. హర్షవర్ధనరావు ధైర్యంతో "ఇంకదాన్ని మనం తెచ్చేసుకోవా" లన్నాడు. అక్కడ మీనాక్షి మాత్రం అతను మధ్యాన్న మన్నమాటలు జ్ఞాపకం తెచ్చుకుంటూ ఊహాప్రపంచంలో తేలిపోతోంది. హర్షవర్ధనరావు తల్లి అప్పటికి అర్థం చేసికోగలిగింది తనకొడుకు ఇదివరకునుంచీ పడుతున్న మనోవ్యధ.